# ప్రజలపై ఇంధన భారం తగ్గించాలి

**-ఎల్ బీ నగర్ లో బీ ఆర్ ఎస్ నిరసన.**






**ఎల్ బి నగర్ 15 మే (మహాప్రభ)**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్య ప్రజలపై మోపుతున్న పెట్రోల్, డీజిల్ ధరల భారానికి వ్యతిరేకంగా నేడు ఎల్ బి నగర్ చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎల్ బి నగర్ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి నాయకత్వం వహించగా, గడ్డిఅన్నారం మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్ పార్టీ శ్రేణులతో కలిసి ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడిన నాయకులు, పెట్రోల్ మరియు డీజిల్ ధరలను రూ. 110 దాటేలా పెంచి సామాన్య ప్రజలపై తీవ్ర భారం మోపుతున్నారని మండిపడ్డారు. ముడి చమురు ధరలు తగ్గిన సమయంలో ప్రజలకు ఉపశమనం కల్పించకుండా, ఇప్పుడు అంతర్జాతీయ ధరల పెరుగుదల పేరుతో భారాన్ని మోపడం ప్రజా వ్యతిరేక విధానమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం సెస్సుల పేరుతో, రాష్ట్ర ప్రభుత్వం వాటు పేరుతో ప్రజలపై అదనపు భారం మోపుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పొరుగు రాష్ట్రాల్లో ధరలు తక్కువగా ఉన్నప్పటికీ తెలంగాణలో ధరలు తగ్గించకపోవడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యమని పేర్కొన్నారు. వెంటనే పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని, లేకపోతే ప్రజలతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్య



**తాడ్వాయి మే 15 (మహాప్రభ)**
తాడ్వాయి మండలంలోని బ్రహ్మాజీవాడి గ్రామానికి చెందిన షెట్‌పల్లి మంజుల (25) కుటుంబ కలహాల కారణంగా ఆత్మహత్య చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. పిల్లల విషయమై అత్తతో జరిగిన వివాదంతో మనస్తాపానికి గురైన మంజుల ఈ నెల 13న ఇంటి ముందు ఉన్న టిన్ షెడ్‌లో పరాక్వాట్ అనే కలుపు మందు సేవించింది. కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, అనంతరం మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో తిరిగి కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, శుక్రవారం తెల్లవారుజామున చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి తండ్రి తూర్పు దేవయ్య ఫిర్యాదు మేరకు తాడ్వాయి ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జూదంపై పోలీసుల ఉక్కుపాదం

**-లింగంపేట్, పిట్లంలో దాడులు..
ఏడుగురు జూదరుల అరెస్ట్**





**కామారెడ్డి, మే 15 (మహాప్రభ)**
జిల్లాలో జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. లింగంపేట్, పిట్లం పోలీస్ స్టేషన్ పరిధుల్లో నిర్వహించిన దాడుల్లో ఏడుగురు జూదరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి నగదు, మొబైల్ ఫోన్లు, ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. లింగంపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో విశ్వసనీయ సమాచారం మేరకు నిర్వహించిన దాడిలో ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 3 మొబైల్ ఫోన్లు, 3 ద్విచక్ర వాహనాలు, రూ. 2,590 నగదు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా పిట్లం పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మానగర్ కల్లు కాంపౌండ్ ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశంలో నిర్వహించిన దాడిలో మరో నలుగురు జూదరులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 5,350 నగదు, 3 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ రెండు ఘటనలపై సంబంధిత పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ మాట్లాడుతూ జూదానికి అలవాటు పడితే వ్యక్తులు అప్పుల పాలై కుటుంబాలు ఆర్థిక, మానసిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. యువత తమ భవిష్యత్తుపై దృష్టి సారించి ఇటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. జూదం నిర్వహించే వారిపై, ఆడే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

# తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం 33 జిల్లాల సర్వసభ్య సమావేశం కార్యక్రమం .



**ఎల్ బి నగర్ 15 మే (మహాప్రభ)**
తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం గాయత్రి నగర్, హైదరాబాద్‌లో ఈరోజు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు కొండాపురం శ్రవణ్ కుమార్ తమ కార్యవర్గ సభ్యులతో కలిసి రాష్ట్ర కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా 17-05-2025 తేదీన ఉదయం 10 గంటలకు ఉస్మానియా యూనివర్సిటీ క్లబ్‌లో నిర్వహించనున్న 33 జిల్లాల సర్వసభ్య సమావేశం గురించి చర్చించారు. ఈ సమావేశం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో, రాష్ట్ర అధ్యక్షులు నడికూడి జయంతి రావు నాయకత్వంలో నిర్వహించబడనుంది. సమావేశానికి మా నియోజకవర్గం తరఫున కూడా పూర్తి స్థాయిలో హాజరవుతామని కొండాపురం శ్రవణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ , రాష్ట్ర కార్యదర్శి జిల్లేల శంకరయ్య , రాష్ట్ర ప్రచార కార్యదర్శి వీరయ్య , ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు కొండాపురం శ్రవణ్ కుమార్ , యూత్ ఉపాధ్యక్షులు లడ్డు , బస్వాపురం శివకుమార్ మరియు మహేష్ పాల్గొన్నారు

# దేశ చరిత్రలోనే అత్యధికంగా వరిధాన్యాన్ని తెలంగాణ రైతాంగం పండించింది

**- రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదు
- - శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్**



**దేవరకొండ మే 15( మహాప్రభ )**
దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వ్యవసాయ మార్కెట్ యార్డులో "ధాన్యం కొనుగోలు సేకరణపై"అధికారులు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్ పోర్ట్ ప్రొవైడర్లతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ధాన్యం సేకరణ, మద్దతు ధర, తూకంలో పారదర్శకత, గోనె సంచుల లభ్యత, సేకరించిన ధాన్యం మిల్లులకు తరలింపు అమలుపై స్వయంగా అధికారులను అడిగి తెలుసుకున్నారు . అక్కడక్కడ లారీల కొరత, హమాలీల సమస్య ఉన్నదని దృష్టికి వచ్చిన నేపథ్యంలో ఇతర అవసరాల కోసం ఉపయోగించే లారీలు, డీసీఎంలను కొద్ది రోజులు ధాన్యం తరలింపుకు వాడాలని అన్నారు .ముఖ్యంగా రైతుల పక్షపాతి ప్రభుత్వం పై ప్రధాన ప్రతిపక్షం విమర్శలు చేయడం సిగ్గుచేటు అని తెలిపారు. గత పాలకుల హయాంలో రైతులు పండించిన ధాన్యాన్ని సేకరించడానికి తీసుకునే నిర్ణయమే ఏప్రిల్ నెల చివరిదాకా పట్టేది.. ఖమ్మంలో రైతుల చేతులకు సంకెళ్లు వేసి నడిరోడ్డు పై నడిపించి జైల్లో పెట్టిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది అని తెలిపారు. కాబట్టి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు, రైతు వ్యతిరేక ప్రతిపక్షం మాటలు నమ్మవద్దు అని తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో రూ. 22 వేల కోట్లతో సుమారు 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని ఈ యాసంగిలో కొనుగోలు చేయబోతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్ డి ఓ రమణా రెడ్డి , తహసీల్దార్లు, పోలీస్ శాఖ అధికారులు, రైస్ మిల్లర్లు, అగ్రికల్చర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదలకు ఆత్మగౌరవం.

**- నేనావత్ బాలు నాయక్**



**దేవరకొండ మే 15( మహాప్రభ )**
చందంపేటమండల కేంద్రానికి చెందిన ఎలిజెర్ల కళమ్మ - శ్రీనయ్య నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని, ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి,ఇంటి యజమానికి శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఇందిరమ్మ ఇళ్లతో పేదల ఆత్మగౌరవం పెరిగిందని, నిరుపేద కుటుంబాల సొంతింటి కల నెరవేరడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్దిదారుల ముఖాల్లో కనిపించిన ఆనందం, వారి చేతుల స్పర్శలో కనిపించిన స్వచ్ఛమైన ప్రేమ తనను ఎంతో మంత్ర ముగ్ధుడిని చేసిందన్నారు. గుమ్మానికి కట్టిన మామిడాకుల తోరణంలో పేద కుటుంబాల ఆత్మగౌరవం ప్రతిబింబించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బద్య నాయక్,స్థానిక సర్పంచ్ సాధిక్, మాజీ ఎంపీపీ గోవింద్ యాదవ్, బిక్కు నాయక్, ఎంపిడిఓ లక్ష్మీ, హౌసింగ్ డి ఈ, యుజవన కాంగ్రెస్ నాయకులు కిన్నెర హరికృష్ణ, సర్పంచ్ శంకర్ రావు,జిల్లా నాయకులు మల్లా రెడ్డి, మహాలక్ష్మయ్య,గిరి, మున్నయ్య, రంగయ్య గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు వంశీ , ఎడ్ల గిరి తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేట బాలాజీ నర్సింగ్ హోమ్ లో ఆడ పిల్ల పుట్టిందని ఉచిత డెలివరీ చేసిన బాలాజీ హాస్పిటల్ నర్సింగ్ హోమ్ ఊదారత





**రామాయం మే 15 మహాప్రభ**
సమాజంలో ఆడపిల్లల పట్ల ఉన్న వివక్షను పోగొట్టి వారి జనానికి ఆడపిల్ల పుడితే పండుగల జరుపుకోవాలని యాజమాన్యం ఒక గొప్ప నిర్ణయాన్ని తీసుకుంది. తమ ఆసుపత్రిలో ఆడపిల్ల పుడితే ఎలాంటి ఖర్చులు లేకుండా ఉచితంగా డెలివరీ చేస్తామని వారు ఆ మినీ నిలబెట్టుకుంటూ మహిళలకు ఉచితంగా శాస్త్ర చికిత్స డెలివరీ నిర్వహించారు. హైదరాబాదులోని ఉప్పల్ చెందిన ఆవుల గీతా అనే .మహిళా ప్రసవం కోసం ఈ నెల 11న రామాయంపేట లోని బాలాజీ నర్సింగ్ హోమ్ చేరారు ఆస్పత్రి వైద్యుడు డాక్టర్ ఏం రాజ్ సింగ్ ఆధ్వర్యంలో వైద్య బృందం ఆమెకు శాస్త్ర చికిత్స (సిజేరియన్) నిర్వహించి గీత ఆడపిల్లకు జన్మనిచ్చారు, ఆస్పత్రి యజమాన్యం మాసుల రామరాజు ఇచ్చిన హామీ మేరకు ఆడపిల్ల పుట్టిం దని దానికిగాను వైద్య ఖర్చులు, ఆపరేషన్ ఫీజు వంటి వి ఏవి తీసుకోకుండా పూర్తి ఉచితంగా చికిత్స అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఇలాంటి మార్పు కోసమే ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటానని ఎండి మా సు లరామరాజు బాలాజీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ తెలిపారు. ఇలాంటి సహకారాలు ఎప్పటికీ ఉంటాయని మేనేజింగ్ డైరెక్టర్ రామరాజు తెలిపారు ఈ కృషిని స్థానికులు గీత కుటుంబ సభ్యులు అభినందించారు.

# సర్కిల్ 70లో ముమ్మరంగా కొనసాగుతున్న జనగణన

**కరీంనగర్, మే 15( మహాప్రభ )**
కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని సర్కిల్ నెంబర్ 70 ప్రాంతంలో జనగణన కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోంది. తిరుమల నగర్, రాంపూర్, హనుమాన్ నగర్, స్టేడియం పరిసరాల్లో ఆరుగురు ఎన్యుమరేటర్లు మూడు రోజుల క్రితం ప్రారంభించిన గణనలో ప్రతి భవనాన్ని పరిశీలించి కుటుంబాలను గుర్తించారు. సూపర్వైజర్ కె. సుధాకర్ ఆధ్వర్యంలో ఎన్యుమరేటర్లు 14వ తేదీ నుండి కుటుంబాల వివరాలను యాప్‌లో నమోదు చేస్తున్నారు. అనంతరం పర్యవేక్షకులు డేటాను సింక్ చేస్తున్నారు. సర్కిల్ 70లో గణన ప్రక్రియ వేగంగా కొనసాగుతున్నదని అధికారులు తెలిపారు.

## నర్సాపూర్‌లో ఏకల్ అభియాన్ ప్రాథమిక శిక్షణ నైపుణ్య కార్యక్రమం ప్రారంభం




**నర్సాపూర్, మే15(మహాప్రభ):**
నర్సాపూర్ పట్టణంలోని ఏకల్ అభియాన్ ఆధ్వర్యంలో శ్రీ వత్సల్ గురుకులం విద్యాలయంలో ప్రాథమిక శిక్షణ నైపుణ్య కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ శిక్షణ కార్యక్రమం ఈ నెల 15వ తేదీ నుండి 19వ తేదీ వరకు ఐదు రోజుల పాటు కొనసాగనుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుండి వచ్చిన కార్యకర్తలు ఈ శిక్షణలో పాల్గొని వివిధ సేవా, విద్యా మరియు సామాజిక నైపుణ్యాలపై శిక్షణ పొందనున్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా RSS జిల్లా కార్యవర్ వనమూల ఓంకార్ మరియు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్, బీజేపీ రాష్ట్ర నాయకులు రఘువీరా రెడ్డి, గోడ రాజేందర్, బీజేపీ కౌన్సిలర్ నిరంజన్ దాస్, నర్సాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుర్రాల మల్లేష్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్ గుప్తా హాజరయ్యారు. అలాగే శ్రీ వత్సల్ గురుకులం డైరెక్టర్ సురేష్, ప్రిన్సిపాల్ బాల జ్యోతి, ఏకల్ అభియాన్ సమితి సభ్యులు సంగారెడ్డి అంచల్ ప్రాథమిక శిక్ష ప్రభారి డాన్సింగ్, సంగారెడ్డి అంచల్ అధ్యక్షులు అశోక్, నర్సాపూర్ సంచి కమిటీ దిగంబరు, కార్యకర్తలు ఓం ప్రకాష్, కర్తార్, రాఘవేందర్, కోటేశ్వర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ యువతలో సేవాభావం, నాయకత్వ లక్షణాలు మరియు సమాజ సేవ పట్ల చైతన్యం పెంపొందించడంలో ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత...



**శివంపేట, మే 15 (మహాప్రభ):**
శివ్వంపేట మండలంలోని పిల్లుట్ల గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) చెక్కులు వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ దామోదర్ రాజనర్సింహ సహకారంతో నర్సాపూర్ ఇన్చార్జ్ ఆవుల రాజి రెడ్డి ఆదేశాలతో గ్రామ కమిటీ అధ్యక్షులు రాఘవరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ బుర్ర మురళి గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మిడాల శంకర్ చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రాల బాలేష్ మామ తలారి వీరేశంకి 60000/- రూపాయల చెక్కు మరియు బబ్బురి అశోక్ కి 17500/- రూపాయల చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గొల్ల స్వామి ఆలయ కమిటీ చైర్మన్ పెద్దపులి ఆంజనేయులు వార్డు సభ్యులు పిల్లి మధు,తలారి హనుమంతు, మాజీ వార్డు సభ్యులు కర్ణాకర్ రెడ్డి, యువ నాయకులు దినేష్ రెడ్డి, సీనియర్ నాయకులు గుర్రాల బాల్లేష్ గారు,పిల్లి సుధాకర్,ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి రవీందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిల్లి సత్తయ్య, కమ్మరి వినయ్, ముస్కూరి కన్నయ్య, సంద్ర విష్ణు, బండారి శ్రీకాంత్, పిల్లి ప్రవీణ్, మస్కురి ప్రవీణ్, గ్రామ పెద్దలు గ్రామ యువకులు ఉన్నారు..

## కేపీహెచ్‌బీ కాలనీలో నూతన హోటల్ ప్రారంభం




**కూకట్‌పల్లి, మే 15 (మహ ప్రభ)**
కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కేపీహెబీ కాలనీలో నూతన హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల జస్వంత్ రావు ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి హోటల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా హోటల్ యాజమాన్యాన్ని అభినందిస్తూ, వ్యాపారం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రాంత అభివృద్ధికి ఈ హోటల్ దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరి సతీష్ రెడ్డి, మధు, రూబీన్ తదితరులు పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోలు సమస్యను తీర్చిన పిఎసిఎస్ చైర్మన్...

-పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి రెడ్డి....




**శివంపేట,మే 1(మహాప్రభ):**
శివంపేట్ మండలంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు పండించిన వడ్లు వాహనాలు అందుబాటులో లేక కొనుగోలు కేంద్రంలోనే నిలిచిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను గుర్తించిన శివంపేట్ మండల్ పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి వెంటనే స్పందించి, శివంపేట్ మండల పరిధిలోని రహదారిపై వెళ్లే లారీ వాహనాలను ఆపి ధాన్యాన్ని సెంట్రల్ రైస్ మిల్లులకు తరలించే ఏర్పాట్లు చేశారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం త్వరితగతిన తరలించేందుకు చర్యలు చేపట్టిన చింతల వెంకట్రాంరెడ్డిని రైతులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, సొసైటీ సీఈవో గొల్ల మధు యాదవ్,వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న బతుకును ఆగం చేసిన రేవంత్ ప్రభుత్వం

-బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ మే 15 ( మహాప్రభ )**
పంట కొనుగోళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా
విఫలమైంది అని బిఆర్ ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొండమల్లేపల్లి లో నిర్వహించిన ధర్నాలు పాల్గొని అన్నారు.
-ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు వెంటనే కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల కష్టాలను తెలుసుకోవాలి అని అన్నారు.
-రైతులు 40 రోజుల నుండి ఎదురుచూస్తున్నారు
-రైతులు తమ పంటను అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాల వద్దే నెల రోజులుగా పడిగాపులు కాస్తున్నారు అని తెలిపారు.
-రైతులను ముప్పుతిప్పలు పెడ్తున్న కాంగ్రెస్ సర్కార్
-బ్యాగులియ్యరు.. కాంటా పెట్టరు.. లారీలు రావు
-నెలదాటినా కొనుగోళ్లు లేవు అని అన్నారు.
-ఎన్నికల ముందు అలవికాని హామీలిచ్చి, నమ్మించి




గద్దెనెక్కినంక రైతులను నట్టేట ముంచిన రాబందు కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.
-పండించిన పంటను నెలల తరబడి కొనుగోలు చేయక
కల్లాల్లో ఉన్న ధాన్యం కళ్లప్పగించి చూస్తూ.. కన్నీళు పెట్టిస్తున్న కర్కశ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.
-పంట వేసినంక యూరియా ఇవ్వకుండా రైతులను లైన్లలో నిలబెట్టి
చెప్పులరిగేలా తిప్పిన దద్దమ్మ రేవంత్ అని తెలిపారు.
-రైతన్న బతుకును ఆగం చేసిన రేవంత్ ప్రభుత్వాన్ని అదే రైతన్న నిన్ను, నీ పార్టీని బొందపెట్టడం ఖాయం అని అన్నారు.



ప్రభుత్వం రైతుల నుండి తరుగు పేరిట 2కేజిల వడ్లు కట్ చేస్తున్నారు, మిల్లర్లు 3కేజీలు
- అధికారులు ఏం చేస్తున్నారు కొనుగోలు కేంద్రాల్లో తిరగాలి..
-కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనల పేరుతో రైతులను ఇబ్బంది పెడుతున్నది అని అన్నారు.

# గ్రంథాలయాలు జ్ఞాన భాండాగారాలు

-ఇవి సమాజంలో విజ్ఞానాన్ని, అక్షరాస్యతను పెంపొందించడంలో, తోడు పడుతుంది.

**గాంధారి,మే 15 (మహాప్రభ)**
చారిత్రక అంశాలను భద్రపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. పుస్తకాలు మనిషికి ఉత్తమ మిత్రులుగా ఉంటూ, మానసిక ఉల్లాసాన్ని, జ్ఞానాన్ని అందిస్తాయి. గాంధారి మండల కేంద్రంలో ప్రజా పాలన- ప్రజా ప్రగతి భాగంగా కొత్త పుస్తకాలు తో
**గ్రంథాలయాల ప్రాముఖ్యత:**
జ్ఞాన కేంద్రాలు: ఇవి విద్యార్థులకు, పరిశోధకులకు, సాధారణ ప్రజలకు అవసరమైన వివిధ రకాల పుస్తకాలు, పత్రికలు, రిఫరెన్స్ మెటీరియల్‌ను అందిస్తాయి.
చరిత్ర భద్రత: గత కాలపు చరిత్రను, సంస్కృతిని, సాహిత్యాన్ని భావి తరాలకు అందించే వేదికలుగా గ్రంథాలయాలు నిలుస్తాయి.
ఉచిత విద్యావకాశం: ఆర్థికంగా వెనుకబడిన వారు కూడా పుస్తకాలు, ఇంటర్నెట్ వనరులను ఉచితంగా



ఉపయోగించుకోవడానికి ఇవి సహకరిస్తాయి.
సమాజ అభివృద్ధి: గ్రంథాలయాలు సమాజంలో అక్షరాస్యతను, పఠనాభిలాషను పెంచి, వ్యక్తిత్వ వికాసానికి, ఉన్నత ఉద్యోగ అవకాశాలకు బాటలు వేస్తాయి.
పుస్తకాల వల్ల లాభాలు
జ్ఞానాభివృద్ధి ట విజ్ఞానం: పుస్తకాలు చదవడం వల్ల కొత్త విషయాలు తెలుస్తాయి, ప్రపంచ జ్ఞానం పెరుగుతుంది.
మానసిక ఉల్లాసం ట ఏకాగ్రత: ప్రశాంతమైన వాతావరణంలో పుస్తకాలు చదవడం మానసిక ఒత్తిడిని తగ్గించి, ఏకాగ్రతను పెంపొందిస్తుంది.



భాషా నైపుణ్యాలు: పుస్తక పఠనం వల్ల కొత్త పదాలు నేర్చుకోవడం, భాషా నైపుణ్యాలు మెరుగుపడతాయి.
సృజనాత్మకత: కథలు, కవితలు, వ్యాసాలు చదవడం వల్ల ఆలోచనా శక్తి, సృజనాత్మకత పెరుగుతాయి. ఈ పుస్తక పాఠాన్ని అలవాటు చేసుకోవాలని రాజనీతి శాస్త్ర ఆచార్యులు డాక్టర్ బట్టు విట్టల్ ముదిరాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మార్కెట్ కమిటీ చైర్మన్ పరమేశ్వర్, వైస్ చైర్మన్ లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తూర్పు రాజు ముద్రాజ్, విడిసీ పాలకవర్గం సభ్యులు, గ్రామ ప్రజలు, యువత, సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతకు అండగా వేగవంతమైన ధాన్యం కొనుగోళ్లు....

-రైతు పక్షపాతి మన రేవంత్ అన్న...
-అన్నదాతకు భరోసా - రేవంత్ అన్న సర్కార్‌దే భరోసా...
-కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి .....

**శివంపేట,మే 15 (మహాప్రభ):**
ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేస్తూ. ... రైతు సంక్షేమమే పరమావధిగా అడుగులు వేస్తున్న ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి తెలిపారు.
**యుద్ధ ప్రాతిపదికన కొనుగోళ్లు...**
రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం మరియు మొక్కజొన్న కొనుగోళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని, ఏ ఒక్క రైతు కూడా కళ్లాల్లో వేచి చూడకుండా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో



ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక అధికారులను నియమించి, ధాన్యం సేకరణ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తున్నాం.ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షణ.అకాల వర్షాల వల్ల రైతులు నష్టపోకుండా ఉండేందుకు, సేకరించిన పంటను వెంటనే సురక్షితమైన గోదాములకు తరలించేలా ముందస్తు చర్యలు చేపట్టాం.వేగవంతమైన నగదు జమ..
పంట విక్రయించిన వెంటనే రైతు ఖాతాల్లోకి నగదు జమ అయ్యేలా చెల్లింపుల ప్రక్రియను ప్రభుత్వం సులభతరం చేసింది..
రైతు కన్నీరు తుడవడమే మన ప్రభుత్వ లక్ష్యం. ఆరుగాలం కష్టపడి పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేసి,అన్నదాతకు వెన్నుదన్నుగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచినందుకు సందర్భంగా ఆయన తెలియజేశారు.

# తూప్రాన్ మున్సిపల్ పాలకవర్గ సమావేశం

-అభివృద్ధి పనులకు కౌన్సిలర్ల ఆమోదం

**తూప్రాన్, మే 15 (మహాప్రభ)**
మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీలో చైర్‌పర్సన్ బోంది రజిని, కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, వైస్ చైర్మన్ కొక్కొండ సమతా కాశిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు, పాలకవర్గ సభ్యులు పాల్గొని పట్టణ అభివృద్ధికి సంబంధించిన పలు అత్యవసర పనులకు ఆమోదం తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో కంప్యూటర్లు, ప్రింటర్ల కార్ట్రిడ్జ్ ఫిల్లింగ్




పనులు, సమ్మర్ యాక్షన్‌లో భాగంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చేపట్టాల్సిన అత్యవసర పనులకు రూ.35.70 లక్షల వ్యయంతో ప్రతిపాదనలు ఆమోదించారు.అలాగే డంపింగ్ యార్డ్ వద్ద వర్మీ కంపోస్ట్, కంపోస్ట్ షెడ్ల ఏర్పాటు, మున్సిపల్ వాహనాల సర్వీసింగ్, బ్యాటరీల కొనుగోలు, సీసీ కెమెరాల ఏర్పాటు, పారిశుద్ధ్య మరియు వాటర్ సప్లై సిబ్బందికి యూనిఫాంల కుట్టింపు వంటి పనులకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. పట్టణంలోని పలు వార్డుల్లో రబ్బర్ స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు, పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల పనుల పూర్తి, వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా డివైడర్ల మధ్య పూల మొక్కల నాటడం వంటి అభివృద్ధి కార్యక్రమాలకు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

